# కార్తీక దామోదరుడు శ్రీ సత్యనారాయణ స్వామి

**(కార్తీకమాసం స్పెషల్)**

**- డా. టి.కళ్యాణీ సచ్చిదానందం**



''ఓం నమో నారాయణాయనమః! ఓం నమో నారాయణాయనమః!'' నైమిశారణ్య ప్రాంతం పవిత్ర నారాయణ మంత్రోచ్చాటనతో ప్రతిధ్వనిస్తున్నది. శౌనకాది మహామునులు లోక కళ్యాణార్థం యజ్ఞయాగాలు నిర్వహించే పుణ్యభూమి అది! పరుల హితం కోసం నిరంతరం భగవన్నామస్మరణ చేసేవారి మధ్యకు ఒకనాడు వేంచేసారు త్రిలోక సంచారి నారదమునీంద్రులు.

''దయచేయండి నారద మునీంద్రా! మీ రాకతో ఈ ఆశ్రమ ప్రాంతం పునీతమైంది!'' అందరూ లేచి సాదరంగా ఆహ్వానించి, అర్ఘ్యపాద్యాదులిచ్చి ఆసీనులను చేసారు దేవర్షిని!

''నారాయణ! నారాయణ! శౌనకాది మునులారా! అంతా కుశలమేకదా! మీ యజ్ఞయాగాదులకు ఏ విఘ్నమూ లేదు కదా!'' చిరునవ్వుతో చూస్తూ ప్రశ్నించారు నారదమునీంద్రులు.

''మహర్షీ! మీకు తెలియనిదేమున్నది? కలి ప్రభావం నానాటికి ప్రబలమౌతున్నది భూలోకంలో! సద్వర్తన, ధర్మాచరణ మరిచి ప్రజలు పాపాచారులై పలు కష్టాలకు లోనౌతున్నారు. ఈతి బాధలకులోనై అధర్మపరులై జీవిస్తున్నారు. మేము చేసే యజ్ఞయాగాలు దేవతలను ప్రీతి పరచగలవేమోకానీ మానవులను వుద్ధరించడానికి అవకాశం లేకుండ పోతున్నది. అందుకే వ్యధాభరిత హృదయాలతో కలవరపడుతున్నాం అందరం! ఇందుకు తరుణోపాయం సూచించగల సమర్థులు మీరే!'' అన్నారందరూ ముక్తకంఠంతో.

''మునులారా! సరిగ్గా మీకు కలిగిన చింతే నన్నూ ఆవరించింది భూలోక సంచారం చేస్తుంటే! తరుణోపాయం సూచించే సమర్థులు శ్రీమహావిష్ణువేగదా! అందుకే వైకుంఠ పురానికి వెళ్ళి వారి దర్శనం చేసుకుని ఇలా వచ్చాను!'' అన్నారు నారద మహర్షి ప్రసన్నంగా చూస్తూ.

''మీరు ధన్యులు మహర్షీ! మీరు చెప్పింది విని వారేమన్నారు? ఏం మార్గం సూచించారు?'' ఆత్రంగా ప్రశ్నించారందరూ.

''చెబుతాను వినండి! వైకుంఠపురంలో శేషపానుపుపై పవళించి, శ్రీ మహాలక్ష్మితో ముచ్చటిస్తున్న ఆ శ్రీహరి నన్ను వాత్సల్యంగా చూస్తూ లోక హితార్థం పరమ పవిత్రమైన ఒక వ్రతరాజాన్ని నాకు వుపదేశించారు.

మునులారా! సావధానులై వినండి! మాసాలలో అతి పవిత్రమైన కార్తీకమాసం హరిహరులిద్దరికీ అత్యంత ప్రీతిపాత్రమైనదని మీకందరికి తెలిసిన విషయమే కదా! సూర్య భగవానుడు తులారాశి యందుండే ఈ మాసంలో చేసే పుణ్యకార్యాలు, వ్రతాలు విశేషమైన ఫలితాన్నిస్తాయి. మానవులు సద్వర్తనులై సన్మార్గంలో నడిచేలా చేస్తుంది భగవదారాధన! అందుకే ఈ మాసంలో శక్తివంచన లేకుండ అందరూ ఆధ్యాత్మిక చింతనతో, సద్వర్తనతో శివకేశవుల నారాధిస్తే ఈతిబాధలు వుపశమిస్తాయి. సర్వసౌభాగ్యాలు ఒనగూడుతాయి. కార్తీకమాసంలో గంగ, గోదావరి మొదలైన పుణ్యనదులలో స్నానం చేసి శుచిర్భూతులై మారేడు దళాలతో శివుని, తులసీ దళాలతో విష్ణువుని పూజించేవారు ధన్యులు. ఈ మాసంలో శక్తికొలది దానధర్మాలు- ముఖ్యంగా దీపదానం, సాలగ్రామ శిలాదానం, సాలంకృత కన్యాదానం చేసేవారికి అఖండమైన పుణ్యమూ, మోక్షమూ లభిస్తాయి. కార్తీక పౌర్ణమి నాడు శ్రీ మహావిష్ణువే స్వయంగా సెలవిచ్చిన ప్రకారం వ్రతదీక్షతో పూజించేవారికి ఏ కొరత వుండదు, సర్వాభీష్టాలు నెరవేరుతాయి. సంసార సాగరంలో చిక్కి అనేక కష్టాలెదుర్కొనేవారికి అతి సులభంగా తరుణోపాయం సూచించే వ్రతమే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం! ఈ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో, నియమ నిష్ఠలతో చేసేవారికి ధనధ్యాన్య సంపత్తి, సత్సంతానం కలిగి, ఇహపర సౌఖ్యాలు ఒనగూడుతాయి...''

చెబుతున్న నారద మునీంద్రులు, ఏకాగ్రతతో వింటున్న ముని బృందాలు సంభ్రమాశ్చర్యాలతో లేచి నిలబడ్డారు తమ ఎదుట గోచరించిన తేజోపుంజాన్ని చూసి.

క్రమక్రమంగా ఆ తేజోపుంజం మధ్య శంఖ చక్ర గదా పద్మాలతో విలసిల్లుతున్న చతుర్భుజుడు శ్రీ మహావిష్ణువు గోచరించాడు.

''ఆహా! ఏమి మా భాగ్యం! దామోదరా! శ్రీమన్నారాయణా! మామీద కరుణతో దర్శన భాగ్యం ప్రసాదించి మా జన్మలు చరితార్థం చేసిన మీకివే మా శతకోటి ప్రణామాలు!

''సశంఖ చక్రం, సకిరీట కుండలం,
సపీత వస్త్రం, సరసీరుహేక్షణం!
సహార వక్షస్థల కౌస్తుభశ్రియం,
నమామి విష్ణుం, శిరసా చతుర్భుజం!''

అంటూ పరిపరి విధాల స్తుతించారందరూ భక్తి భరిత హృదయాలతో.

''మునిశ్రేష్ఠులారా! మీస్తుతులకు సంతసించాను. నారద మహర్షి మీకు చెప్పిన వ్రతరాజాన్ని లోకహితార్థం స్వయంగా ఈ భూమిపై వ్యాప్తి చెందిందాలన్న నిశ్చయంతో ఇలా భూలోక సంచారానికి బయలుదేరాను. సత్యనారాయణస్వామిగా రమాసహితుడనై ప్రథమంగా మీ ముని బృందాల పూజలందుకోవడం మాకు ఆనందాన్నిస్తుంది! లోకహితం కోరే మీ సంకల్పం నెరవేరుతుంది!'' అంటూ సెలవిచ్చారు శ్రీ మహావిష్ణువు.

''ధన్యులం ప్రభూ! మీ వాక్కు శిరోధార్యం మాకు!'' అంటున్న మునులవైపు ప్రసన్నంగా చూస్తూ పండు ముసలి బ్రాహ్మణ రూపం దాల్చారు స్వామి.

దివ్యతేజంతో సాగిపోతున్న ఆ వృద్ధునివైపు ఆశ్చర్యంగా చూస్తూ ''ఆహా! లీలా మానుష రూపధారియైన మహావిష్ణువు లీలలు అనంతం! వాటిని తెలుసుకోవడం ఎవరి తరం?'' అనుకున్నారు నారద మునీం

ద్రులు.

• • •

''ఓ! విధాతా! నా మీద ఎందుకు కనికరం చూపవు? దుర్భిక్షంతో, క్షుద్బాధతో అలమటించిపోతున్నాను.

ఈ కష్టాల కడలి నుండి దరి చేర్చగల సమర్థులెవరూ లేరా? ఇక నాకు మరణమే శరణ్యమా?'' గంగా తీరాన కూర్చుని వాపోతున్నాడొక పేద బ్రాహ్మణుడు.

నిర్మానుష్యంగా వున్న ఆ నిశీధ సమయంలో అతని మొర విన్నట్లుగా ఎవరో నడిచి వస్తున్న సవ్వడి విని నలువంకలా చూసాడు. అల్లంత దూరం నుండి తన వైపే నడిచి వస్తున్న వృద్ధ బ్రాహ్మణుడు కానరావడంతో కళ్లు తుడుచుకుంటూ లేచి నిలబడ్డాడు.

''నాయనా! ఎందుకిలా నదీ తీరాన కూర్చుని చింతిస్తున్నావు?'' కరుణార్ద్ర వీక్షణాలతో చూస్తూ వాత్సల్యంగా అడుగుతున్న వృద్ధునివైపు సంభ్రమాశ్చర్యాలతో చూస్తూ వినయంగా నమస్కరించాడు బీద బ్రాహ్మణుడు.

''అయ్యా! నేను కటిక దరిద్రుడిని. భార్యా బిడ్డలను పోషించలేని అసమర్థుడిని. బిచ్చమెత్తి ఎలాగో భారంగా రోజులు గడుపుతున్నాం. కాని నాలుగు దినాలుగా భిక్షపెట్టే దయాళువులు కూడ కరువవడంతో ఆకలితో అలమటిస్తున్నాను'' దీనంగా మొరపెట్టుకున్నాడు.

''అలాగా! అయితే నీ కష్టాలు గట్టెక్కే మార్గం చెబుతాను విను. ఆ ముందుగా ఒక ప్రశ్న వేస్తాను. నీవు శాస్త్రాధ్యయనం చేసిన విప్రునిలా కనబడుతున్నావు. తిథి, వార నక్షత్రాల గురించి తెలిసే వుంటుంది. ఈవేళ తిథి ఏమిటి? జరుగుతున్నదేనెల?'' తాపీగా ప్రశ్నించాడు వృద్ధుడు.

కొద్దిగా ఆలోచించి, మనస్సులో గుణించుకుని చెప్పాడు బ్రాహ్మణుడు.

''స్వామీ ఈవేళ దశమి, ఇది కార్తీకమాసం!''


''ఓ విప్రుడా! అతి పవిత్రమైన ఈ కార్తీకమాసంలో పుణ్యకార్యాచన వలన సర్వశుభాలు ఒనగూడుతాయి. మానవుల ఐహిక వాంఛలు తీర్చడానికి నీకో వ్రతం వుపదేశిస్తున్నాను. అదే సత్యనారాయణ వ్రతము. ఈ వ్రతం ప్రతినెలా ఏకాదశి, పౌర్ణములయందు, ముఖ్యంగా కార్తీక మాసంలో ఆచరిస్తే దారిద్ర్యం దరి చేరదు. సుఖసంపత్తులు ప్రాప్తిస్తాయి.

కనుక రేపు ఏకాదశి శుభదినాన ఈ వ్రతం ఆచరించడానికి సంకల్పించుకుని మహావిష్ణువు రూపమైన సత్యనారాయణస్వామిని విధి విహితంగా ధ్యాన, ఆవాహనాది షోడశోప చారాలతో పూజించి, గోధుమనూక, నెయ్యి, పంచదార సమపాళ్లలో కలిపిన నైవేద్యం సమర్పించి, శక్తికొద్దీ అతిథి అభ్యాగతులకు సంతృప్తిగా భోజనం పెట్టు. రమాసహితుడైన సత్యనారాయణ స్వామిని పూజించడానికి పూర్వం విఘ్ననాయకుడైన గణపతిని, పంచలోక పాలకులను, నవగ్రహములను, ఇంద్రాది అష్ట దిక్పాలకులను కూడ తప్పక పూజించాలి. నియమనిష్టలతో, పవిత్ర హృదయంతో చేసే ఈ వ్రతం నీకష్టాలన్నిటినీ పరిసమాప్తి నొందిస్తుంది!''

అమృతోపమానమైన ఆ పలుకులు శ్రద్ధగా వింటూ ''ధన్యుడిని స్వామీ! తప్పక మీరు చెప్పిన ప్రకారం చేస్తాను!'' అన్నాడు సంతోషంగా బీద బ్రాహ్మణుడు...



## 'దేవుళ్ళు'పై కామెంట్స్



ఫిల్మ్‌సిటీలో షూటింగ్ పూర్తి చేసుకున్న 'దేవుళ్ళు' సినిమాలో రాముడు పాత్రను శ్రీకాంత్ పోషించడం, ఆ గెటప్‌లో శ్రీకాంత్ కమేడియన్‌గా కనిపిస్తున్నాడని యూనిట్ సభ్యులే కామెంట్ చేస్తున్నారు. అంతేగాకుండా హీరో రాజేంద్రప్రసాద్ హనుమంతుడిగా, గాయకుడు ఎస్.పి.బాలు వినాయకుడిగా నటించవలసిన అవసరం ఏమొచ్చిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా వుండగా విప్లవ బాణీల వందేమాతరం శ్రీనివాస్ ఈ చిత్రాన్ని ఒప్పుకొని భక్తిరసాన్ని ఒలికిస్తాడా అని జోకులేసుకుంటున్నారు. ''డబ్బుల కోసం పాపులర్ వ్యక్తులు కూడా ఇలా దిగజారి పోవాలా!'' అని కామెంట్స్ వస్తున్నాయి.

## ఐరన్ లెగ్ కౌసల్య

నటి కౌసల్య తన డేట్సన్నీ తమిళ సినిమాలకే ఇచ్చింది. 'తెలుగు దర్శకులకు మంచి కథలు తయారు చేసుకోవడం చేతకాదు, అందుకే ఈ సంవత్సరం డేట్సన్నీ తమిళ సినిమాలకే ఇచ్చేశాను' అని చెప్పుకుంటోంది.

'మా కథలు బాగానే వున్నాయి. కౌసల్య పెద్ద ఐరన్ లెగ్. ఆమె నటించిన ఏ చిత్రం కూడా సక్సెస్ కాలేదు' అని తెలుగు దర్శకులు, నిర్మాతలు కామెంట్ చేస్తున్నారు.

-శివానంద్.యస్

''శుభమస్తు!'' అంటూ అంతర్ధానం చెందాడు వృద్ధుడు.

''అరె! ఏడీ ఆ వృద్ధుడు? అంతలో ఎలా మాయమయ్యాడు?'' అనుకుంటుండగా చప్పున మెళుకువ వచ్చింది.

''ఏమిటి? ఇదంతా స్వప్నమేనా? అయినా ఎందుకో అది యదార్థమౌతుందనిపిస్తున్నది! తప్పక అలాగే నడుచుకుంటాను'' అనుకుంటూ లేచి, భార్యకు అంత యధాతథంగా వివరించాడు. వడి వడిగా నదీ స్నానం ముగించి, వుదయిస్తున్న సూర్యునికి అర్ఘ్యం సమర్పించి 'స్వప్నంలోవృద్ధ బ్రాహ్మణుడు చెప్పిన ప్రకారం సత్యనారాయణ వ్రతం ఆచరించగల శక్తిని ప్రసాదించు!' అంటూ సంకల్పం చేసుకుని పురవీధుల్లోకి నడిచాడు.

• • •

''భవతీ భిక్షాందేహి!'' ఒక సంపన్న గృహస్థు ఇంటి ముందు నిలబడి యాచించాడు దేవవ్రతుడు అని పేరుగల ఆ బీద బ్రాహ్మణుడు.

''రండి విప్రోత్తమా! మీకోసమే ఎదురుచూస్తున్నాను!'' చేట నిండా బియ్యం, పండ్లు తీసుకు వచ్చింది సంపన్నుని భార్య.

'ఎప్పుడూ పొమ్మని తలుపేసుకునే ఈ ఇల్లాలికి ఎంత కనికరం కలిగింది ఈరోజు తన మీద!' లోలోన ఆశ్చర్యపోతూ భిక్ష స్వీకరించాడు.

అదేమి చమత్కారమో! ఆవేళ ఏ ఇంటికి వెళ్లినా ఎంతో ఆదరంగా భిక్ష రెండింతలుగా లభించడంతో సాయంత్రానికి పూజకు కావలసిన సామాగ్రులు కొని సంతోషంగా ఇల్లు చేరుకున్నాడు దేవవ్రతుడు. అతను చెప్పి వెళ్లిన ప్రకారం ఇల్లంతా అలికి, ముగ్గులు పెట్టి, మామిడాకు తోరణాలుకట్టి ఎదురు చూస్తున్నారు భార్య, పిల్లలు.

తూర్పుదిక్కుగా మండపం యేర్పరచి, కొత్త వస్త్రం మీద బియ్యంపోసి, దానిపై కలశం వుంచారు. కలశం మీద కొబ్బరికాయ పెట్టి, వస్త్రంతో కప్పి సత్యనారాయణస్వామిని కలశంపై ఆవాహన చేసాడు దేవవ్రతుడు. ముందుగా గణపతిని, ఇతర దేవతలను పూజించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి, స్వామి సహస్ర నామ, అష్టోత్తర నామాలు చదువుతూ పూజిం చాడు. ప్రమిదలలో శుభ్రపర్చిన దూదితో వత్తులు చేసి వేసి, నిండుగా నూనెపోసి వెలిగించి స్వామి ముందర దీపతోరణం అమర్చింది దేవవ్రతుని భార్య సుశీల.

చుట్టుప్రక్కలవున్న వాళ్లంతా దేవవ్రతుని ఇంట జరుగుతున్న సంరంభం చూడటానికి వచ్చారు. అందరిని సాదరంగా ఆహ్వానించి ప్రసాదం పంచిపెట్టాడు దేవవ్రతుడు.

ప్రసాదం అందుకుని భక్తిగా కళ్లకద్దుకుంటూ ''అయ్యా! ఇప్పుడు మీరు చేసిన పూజ ఏమిటి? నిన్నటి వరకు భిక్ష మెత్తుకుంటూ విషాదంలో జీవించిన మీరు ఈ రోజు ఇంత ఆనందంగా వుండటానికి కారణమేమిటి?'' అని అడిగాడు కట్టెలమ్ముకునే కృష్ణయ్య కుతూహలంగా.

''ఇదంతా సత్యనారాయణస్వామి కరుణ! సంసార సాగరంలో దుఃఖభారంతో క్రుంగిపోయేవారికి సమస్త సంపదలు ప్రసాదిస్తుంది. శాంతి సౌభాగ్యాలు, సత్సంతానం లభించి చివరకు ముక్తిని పొందడానికి ఈ వ్రతం ప్రతివారూ తప్పక ఆచరించాలి!'' అంటూ తన స్వప్న వృత్తాంతం వివరించాడు దేవవ్రతుడు.

అంతా సావధానంగా విన్న కట్టెలమ్ముకునే వాడు కూడ విధి విహితంగా సత్యనారాయణ వ్రతం చేసి సర్వసుఖాలు పొందాడు. ఆ ఇరువురి ద్వారా క్రమంగా ఆర్యావర్తమంతా వ్యాప్తి చెందింది సత్యనారాయణ వ్రతం.


'ఆహా! దామోదరా! హృషీకేశా! లక్ష్మీనారాయణా! మీరే స్వయంగా వుపదేశించిన వ్రతరాజం భక్తిశ్రద్ధలతో ఆచరిస్తూ ప్రజలంతా సుఖ శాంతులతో జీవిస్తున్నారు. అందుకే నా మహతి కూడ ఆనందంతో స్తుతిస్తున్నది 'హే సత్యనారాయణస్వామీ! భూలోకం తిరిగి పుణ్యభూమిగా విలసిల్లేలా చేసిన మీకు నమోవాక్కులు. కార్తీక దామోదరా! మానవులకు సన్మార్గాన్ని చూపే జ్యోతివి నీవే! నీ మహిమను వర్ణించడం నా తరమా!' అంటూ!

''నారదా! నీ గానామృతానికి సంతోషించాను. నన్ను నమ్మినవారికి నేనెలా కల్పతరువులా సుఖాలు ప్రసాదిస్తానో, మాయామోహితులై నన్ను మరచినవారిని కష్టాలకు గురిచేసి వారి తప్పు తెలుసుకునేలా చేయవలసి వస్తుంది కొన్ని పరిస్థితులలో!''

స్వామి తన చెవులలో మర్మరించినట్లు అనుభూతి చెందుతూ ''ఓ సర్వాంతర్యామీ! మీ లీలా నాటకం ఎలా సాగుతుందో తెలుసుకుంటాను!'' అంటూ భూలోకంవైపు దృష్టి సారించిన నారదునికి ఓడలో సముద్రయానం చేస్తున్న వర్తకులిద్దరు కనిపించారు.

• • •

''మామా! తలచుకుంటే ఆశ్చర్యం వేస్తున్నది! రత్నసానుపురంలో మనకు కలిగిన కష్టాలు, అనుభవాలు నిజమా? స్వప్నమా? అని! లేకపోతే ఆ మహారాజుకు ఒక్కసారిగా మనమీద దయకలిగి ఇలా మనను మన సంపదకు ఇనుమడిగా ఇచ్చి సాగనం



పడం ఏమిటో?''

అయోమయంగా చూస్తూ అడుగుతున్న అల్లుడి వైపు చిరాకుగా చూస్తూ ''ఇప్పుడవన్నీ తలుచుకోవడమెందుకు? మన సంపద మనకు దక్కింది. అంతే చాలు! ఇక ఏ ప్రమాదం లేకుండ మన ఊరు చేరగలుగుతే చాలు!'' అన్నాడు సాధువనే వర్తకుడు.

పైకి అలా అన్నా ఆయన మనస్సుగూడ పరి పరి విధాలుగా ఆలోచిస్తున్నది జరిగిపోయిన సంఘటనలగూర్చి.

వ్యాపార నిమిత్తం అల్లునితో తాను రత్నసానుపురం చేరిన రాత్రే సత్రంలో బస చేసిన తమ ధనాన్నంతా చోరులు అపహరించుకుపోవడం, వారిని తరుముకుపోతే వారా ధనపు మూటలను రాజ ప్రాసాదంవద్ద విడిచి మాయమవడం, అంతలో భటులు వచ్చి తమనే దొంగలంటూ కారాగారంలో బంధించడం- ఎలా జరిగిపోయాయి రెప్పపాటు కాలంలో! తాము నిర్దోషులమంటూ ఎంతగా విన్నవించుకున్నా వినే వారే లేకపోయారు. ఆ మహారాజు విచారణ కూడ జరపకుండ ఎన్ని చిత్రహింసలకు గురిచేసాడు! అబ్బ! తలచుకుంటే భయంతో శరీరం గగుర్పాటు చెందుతున్నది. ఇక తమకు విడుదలే వుండదనుకుని నిరాశతో అలమటిస్తుంటే అనుకోకుండా ఈ వుదయం ఆ మహారాజే తమను విడుదల చేయించి ''దైవప్రాతికూల్యంవల్ల మీకిన్ని కష్టాలు సంభవించాయి! ఇక మీకేభయమూ లేదు! రాత్రి స్వప్నంలో సత్యనారాయణస్వామి కనిపించి మిమ్మల్ని విడుదల చేయమని ఆదేశించారు! మీరు మీధనంతో నిర్భయంగా మీ స్వస్థలానికి తిరిగిపొండి!'' అని చెప్పి సాగనంపాడు! తమ అదృష్టం బాగుండి ఆ చెర నుండి బయటపడగలిగారు! ఎప్పుడెప్పుడు ఇంటికి వెళ్లి భార్యాబిడ్డలను చూడగలుగుతామా అని ఆత్రపడుతున్నది హృదయం!

''మామా! అటు చూడండి! ఎవరో సన్యాసి మన వైపే నడిచి వస్తున్నాడు! ఎంత గంభీరంగా వుందో ఆ నడక చూసారా?'' అల్లుడు తట్టి పిలవడంతో ఆలోచనల నుండి తేరుకున్నాడు సాధువు.

''అవును! ఇటేగా వస్తున్నాడు? చూద్దాం, ఏమడుగుతాడో!'' అన్నాడు.

''నాయనా! ఎవరు మీరు? ఎటువెళుతున్నారు? మీ వెంటవున్న ఆ సంచులలో ఏమున్నాయో తెలుసుకోవచ్చా?'' దగ్గరకు వచ్చి చిరునవ్వుతో అడిగాడు సన్యాసి.

ఆ మాటలకు వెటకారంగా నవ్వుతూ ''నువ్వెవరవయ్యా సన్యాసి! ఇలా మా ఓడలో ప్రవేశించి నిలదీస్తున్నావు! మేం వర్తకులం, ఆ సంచుల్లో ఆకలములు నింపుకుని వెళుతున్నాం అమ్ముకోవడానికి. సరేనా?'' అన్నాడు సాధువు.

''అలాగా! అలాగే కానివ్వు. తథాస్తు!'' అంటూ ముందుకు సాగిన ఆ సన్యాసి ఏమయ్యాడోనని ఆశ్చర్యంగా చూస్తున్న అల్లుడు, అంతలో పడవలో సంచులన్నీ ఆకులలములతో నిండి వుండటం గమనించి ''మామా! ఈ చిత్రం చూసారా! ధనపు సంచులన్నీ ఆకులతో నిండిపోయాయి!'' అంటూ అరిచాడు. ఓడ వూగిసలాడుతూ తీరం చేరింది. జరిగిన విచిత్రం చూసి ఇద్దరూ దుఃఖోద్వేగంతో కూలిపోయారు.

''ఇదేం విచిత్రం? మనకన్నులు మనలను మోసం చేయడంలేదుగదా! బంగారు నాణాల స్థానంలో ఈ ఎండిన ఆకులెలా వచ్చాయి?'' సాధువు సంచులను తడుముతూ అన్నాడు.

''అంతా! ఆ సన్యాసి చేసిన చమత్కారమనిపిస్తున్నది నాకు! మీరు వేళాకోళంగా అన్నది నిజమయ్యేలా చేసిన ఆయన సామాన్యుడు కాడనిపిస్తున్నది నాకు. ఆయనను క్షమించమని ప్రార్థిస్తే ఏమైనా ప్రయోజనం వుంటుందేమో!''

''అవును కుమారా! నీవన్నదే నిజమనిపిస్తున్నది నాకు కూడ! ఆ సన్యాసిని ఇప్పుడెక్కడని వెతకగలుగుతాం? ఎట్లా వచ్చాడో, అంతలో ఎట్లా కనబడకుండ పోయాడో నాకంతా అయోమయంగా వుంది!'' అన్నాడు సాధువు నిరాశ నిండిన స్వరంతో.

''ఆహా! మన అదృష్టం బాగుంది. అదుగో! ఆ చెట్టుక్రింద కూర్చుని చిద్విలాసంగా మనవైపే చూస్తూ నవ్వుతున్నాడు ఆ సన్యాసే! పదండి! వెళ్లి ఆయన కాళ్లమీద పడి క్షమాభిక్ష కోరుదాం!'' అంటూ అల్లుడు కుమారభద్రుడు చూపినవైపు ఆత్రంగా పరుగెత్తాడు సాధువు.

''స్వామీ! మమ్మల్ని క్షమించండి! తెలియక మీతో వేళాకోళంగా మాట్లాడాము. మా మూర్ఖత్వాన్ని మన్నించండి. మాధనం మాకు మళ్లీ దొరికే మార్గం చెప్పండి!''

పాదాలమీద పడి ప్రార్థిస్తున్న వాళ్లవైపు దయగా చూస్తూ ''లేవండి వర్తకులారా! లేవండి! సాధుజనులపట్ల అవినయంగా, ధూర్తంగా ప్రవర్తిస్తే పర్యవసానం అలాగే వుంటుంది మరి!'' అన్నాడు సన్యాసి.

''మమ్మల్ని ఈ ఒక్కసారికి మన్నించి మా సంపద మాకు ప్రసాదించండి స్వామీ! ఇంకెన్నడూ ఇలా ప్రవర్తించము!'' దీనంగా చేతులు జోడించాడు సాధువు.

''నీమాట నమ్మవచ్చా! అవసరం వచ్చినప్పుడు అర్థించి, ఆ అవసరం తీరిపోగానే అనుగ్రహించిన వారిని మరిచిపోయే స్వభావం కదా నీది. గుర్తు తెచ్చుకో నీవు చేసిన తప్పిదాలు!''

తనవైపే సూటిగా చూస్తూ సన్యాసి

## ఈర్ష్య



''మా అల్లుడు ఇండిపెండెన్స్‌డే, రిపబ్లిక్‌డేలాంటి జాతీయ పండుగలకు కూడా మా ఇంటికొచ్చేస్తుంటాడు'' బాధగా చెప్పాడు భజగోవిందం.

''అదృష్టవంతుడివి. మా అల్లుడైతే విదేశీ పండుగలకు కూడా మా ఇంటికొచ్చేస్తుంటాడు'' ఈర్ష్యగా చెప్పాడు ఈశ్వర్రావు.

## సంజాయిషీ

''పోయినవారం మా పత్రికలో ప్రచురించబడిన మీ కథ, ఇంతకుముందు వేరొక పత్రికలో వచ్చిన వేరొకరి రచనకు కాపీ అని అనేకమంది పాఠకులు తెలియజేసారు. దీనికి మీ సంజాయిషీ?'' అంటూ ఎడిటర్ దగ్గర్నుంచి ఉత్తరమొచ్చింది రచయిత్రి రాసేదేవికి.

దానికామె తన సంజాయిషీ ఇలా ఇచ్చింది.

''నా ఘోస్ట్ చేసిన ఛండాలపు పనికి నన్ను నిలదియ్యడం భావ్యమా?''

**-సుజీవన** (వారాసిగూడ)

## వార్నింగ్

''ఈ ప్రోగ్రెస్ రిపోర్టు మీద సంతకం చేస్తావా? చెయ్యవా?''

''చెయ్యకపోతే ఏం చేస్తావురా?''

''బైటవున్న వడ్డీల సాంబయ్యను పిలిచి నువ్వు ఇంట్లోనే వున్నావని చెప్పేస్తా'' బెదిరించాడు బదరీ.


## విడుదల

''మీకంటే నలభై సంవత్సరాల పెద్దాయనతో మీ పెళ్లి జరుగుతుంది. దురదృష్టవశాత్తు ఆయన చంపబడతాడు'' చెప్పాడు జ్యోతిష్కుడు.

''ఇంతకీ నన్ను బెయిల్ మీద విడుదల చేస్తారా? లేదా?'' ఆదుర్దాగా అడిగింది శృంగారతార.

**-పి.వి.రమణకుమార్** (చిలకలూరిపేట)





## మునిగిన ఓడ

1922వ సంవత్సరంలో తుపానులో చిక్కుకుని సముద్రంలో మునిగిపోయిన 'అటోకా' ఓడలో దొరికిన కొన్ని అమూల్య వస్తువులతో మేల్ ఫిషర్ ఓడ యుఎస్‌ఏ ఫ్లోరిడాలో కీవెస్ట్‌కు చేరింది. సుమారు రెండువేల మూడొందల పచ్చలు, బంగారు, వెండి ఆభరణాలు కీవెస్ట్ ద్వీపానికి యాభై ఆరు కిలోమీటర్ల దూరంలో సముద్ర గర్భంలో దొరికాయి.

## అస్థిపంజరం

1.6 మిలియన్ సంవత్సరాలకు పూర్వం నివసించిన ప్రాచీన మానవుని హోమో ఎర్కెక్టస్‌కు చెందిన పన్నెండు సంవత్సరాల వయసుగల బాలుని పూర్తి అస్థిపంజరం ఉత్తర కెన్యా టుర్కానా సరస్సు తీరాల్లో దొరికింది. దీనివల్ల హోమో ఎర్కెక్టస్ జాతి మనుషులు నేటి మానవులంత ఎత్తు వున్నట్లు తెలుస్తుంది.


## కాంచీపురంలోని దేవాలయాలు

భారతదేశపు సప్త పుణ్యక్షేత్రాల్లో తమిళనాడు చెంగల్పట్టు జిల్లాలోగల కాంచీపురం ఒకటి. దక్షిణ భారతదేశపు కాశీ అని దీనికి ప్రసిద్ధి. ఇక్కడ నూట ఎనిమిది శైవ దేవాలయాలు, పద్దెనిమిది వైష్ణవ దేవాలయాలు వున్నాయి.

## స్పెర్మ్ తిమింగలం

ప్రపంచంలో వున్న జంతువులన్నింటికంటే స్పెర్మ్ తిమింగలానికి మెదడు చాలా పెద్దది. దాని మెదడు తొమ్మిది కిలోగ్రాములు తూగుతుంది. ఇది నీటిలో 1.5 కిలోమీటర్ల లోతువరకూ పోగలదు. 1.5 గంటలు శ్వాస బిగపట్టి ఉండగలదు.

- స్వాతి




అన్న మాటలతో వులికిపడ్డాడు సాధువు. ఒక్కసారి గతంలోకి పరుగులు తీసింది మనస్సు! పదహారు సంవత్సరాల క్రితం సంతానం లేని కొరతతో తపిస్తున్న తను భద్రశీలానదీ తీరంలో సంతానం కోసమే సత్యనారాయణవ్రతం చేస్తున్న ఉల్కాముఖుడనే రాజును చూడటం, ఆయన ఉపదేశంతో తను కూడ సంతానం కలిగితే ఆ వ్రతం తప్పక ఆచరిస్తానని అనుకోవడం గుర్తుకు వచ్చాయి.

"అవును! అలా సంకల్పించుకున్న కొంతకాలానికే తన భార్య లీలావతి గర్భం ఫలించి అందాలు చిందే పాపను ప్రసవించింది. కళావతని పేరుపెట్టి ఎంతో గారాబంగా పెంచి, యుక్తవయస్సు రాగానే కాంచన నగర వాసియైన ఈ కుమారభద్రునికిచ్చి ఎంతో వైభవంగా వివాహం జరిపించి, అతడిని వెంటబెట్టుకుని ఇలా వ్యాపారరీత్యా బయలుదేరాడు తను! కానీ ఎంత పొరపాటు జరిగిపోయింది! తాను చేస్తాననుకుని సంకల్పం చేసిన సత్యనారాయణ వ్రతం మాత్రం కుమార్తె పుట్టిన వెంటనే చేయకుండ వాయిదా వేస్తూ రావడమే కాకుండ చివరకు మరిచేపోయాడు! ఆ విషయం ఈ సన్యాసికెలా తెలిసిందో! ఒకవేళ ఈయనే ఆ సత్యనారాయణస్వామి కాడుగదా!'

భయంతో, పశ్చాత్తాపంతో నిండిన కళ్లతో తనవైపే చూస్తున్న సాధువును చూసి చిన్నగా నవ్వాడు సన్యాసి.

"ఏమోయి వర్తకుడా! అలా దిమ్మెరపోయి చూస్తున్నావు. నిన్ను కరుణించి నీకోరిక నెరవేర్చిన భగవంతుని నీవు మరిచిపోయావుగదూ! కోరినదే తడవుగా వరాలిచ్చే ఆ స్వామి వ్రతం చేయకపోవడంచేతే చేయని నేరానికి చెరసాలపాలయ్యావు. నీ భార్య, కుమార్తెకూడ కష్టాలపాలయ్యారు. కానీ వాళ్ల పుణ్యవశాన నీ కుమార్తె కళావతి ఒక పుణ్యాత్ముని ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతుండగా చూసి, ప్రసాదం స్వీకరించి తిరిగి వచ్చి తల్లికి చెప్పింది. అప్పుడు నీ భార్యకు కనువిప్పు కావడంతో తామింతవరకు ఆవ్రతం చేయకపోవడమే తమ కష్టాలకు కారణమని గ్రహించి వెంటనే బ్రాహ్మణుల సహాయంతో వ్రతంచేసి మీ ఇద్దరూ క్షేమంగా తిరిగి రావాలని ప్రార్థించింది. స్వామి కరుణామయుడు కదా! అందుకే వెంటనే మిమ్మల్ని బంధించిన రాజు కలలో కన్పించి మిమ్మల్ని వెంటనే విడుదల చేయమని, ధనము, కానుకలు ఇచ్చి ...పమని ఆనతిచ్చాడు. ఆ విధంగా మీరు విడుదల చెంది ... కానీ ఓ వర్తకుడా! నీలో ధనకాంక్షే త... నిపై ఏవిధమైన భక్తి భావనాలేదు! క్షణికమైన ... లను నమ్మి, సత్యమైన ఆ దేవుని విస్మరించా...

"అవును స్వామీ! నేను ఘోరాపరాధం చే... ఇప్పుడు మీ బోధతో నాకు జ్ఞానోదయమైంది. ... ఊరు చేరగానే ప్రథమంగా సత్యనారాయణ వ్రత... చేసి నా అజ్ఞానాన్ని, మూర్ఖత్వాన్ని మన్నించమని ప్రార్థిస్తాను. ఆ స్వామే మీరూపంలో వచ్చి నా కళ్లు తెరిపించాడు. నన్ను మన్నించండి! క్షమాభిక్ష ప్రసాదించండి!"

నిర్మల హృదయంతో చేతులు మోడ్చి ప్రార్థించాడు సాధువు. పశ్చాత్తాపంతో దగ్ధమై పునీతమైన హృదయాంతరాళంలో సన్యాసి స్థానంలో చతుర్భుజుడైన సత్యనారాయణస్వామి జాజ్వల్యమానంగా గోచరించాడు.

"మాయామోహితుడినై, అనిత్యమైన సుఖాలనాశించిన నాకు జ్ఞానదీపికను ప్రసాదించిన స్వామీ! ఇక ఎప్పటికీ నిన్ను మరవను. సదానిన్నే సేవిస్తాను. ఒక్కసారికాదు నా జీవితాంతం ప్రతినెలా తప్పక నీ వ్రతం ఆచరిస్తాను!" భక్తిపారవశ్యంతో అనుకున్నాడు సాధువు కన్నులరమోడ్చి.

"మామా! ఈ అద్భుతం చూడండి! మన ఓడ ధనపురాశులతో నిండిపోయింది. ఆకులలముల స్థానంలో తిరిగి బంగారు నాణాలున్నాయి. కళ్లు తెరవండి!" భద్రుడు భుజం పట్టి కుదుపుతూ అనడంతో కళ్లు తెరిచిన సాధువు "అంతా ఆ సత్యనారాయణస్వామి కరుణ! పద వెళదాం!" అన్నాడు.

• • •

"కుమారా! భద్రా! అదుగో! మన నగరానికి చేరువవుతున్నాము. ఇంకొద్ది సేపట్లో మన ఓడ తీరం చేరుతుంది. సుదీర్ఘకాలానంతరం మనల్ని చూసి మనవాళ్లెంతగా ఆనందిస్తారో! ఆ! మనం చేరుతున్న విషయం వాళ్లకు ముందుగా తెలియబరుచుదాం! అప్పుడు వాళ్లు మనం తీరం చేరేసరికి మనకు స్వాగతం చెప్పడానికి సిద్ధంగా వుంటారు! నా ఆలోచన ఎలా వుంది?" అన్నాడు సాధువు వుత్సాహం నిండిన స్వరంతో.

"దివ్యంగా వుంది మామా! ఇప్పుడే ఓడ నడిపే మన సిబ్బందిలో ఒకరిని పడవ మీద ముందుగా తీరం చేరుకుని మనం వస్తున్న వార్త వాళ్లకు తెలియచేయమని చెప్పి పంపుతాను!" అంటూ ఒక మనిషిని దూతగా చెప్పాల్సింది చెప్పి పంపాడు భద్రుడు. ఇద్దరిలో ఎప్పుడెప్పుడు తమ అర్ధాంగినులను చూద్దామా అన్న ఆత్రుత అధికమవుతున్నది. సత్యనారాయణస్వామి కనబరచిన లీలలను వాళ్లకు చెప్పాలని మనస్సులు తహతహ లాడుతున్నాయి. వేగిరపడుతున్న వాళ్ల హృదయాలను సేదదీరుస్తున్నట్లు ఓడ తీరం చేరి లంగరు వేసారు.

"భద్రా! నీవు దగ్గరుండి మన వస్తువులను జాగ్రత్తగా బయటకు పట్టించుకురా! నేను ముందుగా దిగి మన వాళ్లెవరైనా వచ్చారేమో చూస్తాను!" అంటూ గబగబ ఓడ దిగి తీరం చేరి చుట్టూ కలయచూడసాగాడు సాధువు! అల్లంత దూరంలో తమవైపే పరుగు పరుగున వస్తున్న భార్యాపుత్రికలను చూడటంతో సంతోషంతో ముఖం విప్పారుతుంటే చేతులు సాచి ముందుకు కదిలాడు.

అంతలో వెనకనుండి పెద్దగా కేకలు వినిపించాయి.

"అయ్యో! ఓడ మునిగిపోయింది నీటిలో! అల్లుడుగారు అందులోనే వుండిపోయారు! ఘోరం జరిగిపోయింది!" పనివాళ్ల అరుపులకు తత్తరపడుతూ ఆగి వెనక్కు చూసాడు.

"అందరం వెలుపలికి వచ్చాం! అల్లుడుగారు కాలు బయటపెట్టే లోపల వుప్పెనలా అలలు పొంగి రెప్పపాటు కాలంలో ఓడ మునిగిపోయింది! సముద్రం ప్రశాంతంగానే వుంది! తుఫాను వచ్చే జాడలు లేవు. మరి ఈ అనర్థానికి కారణమేమిటో తెలియడంలేదు!" వాళ్ల మాటలు వింటూ అయోమయావస్థలో పడిపోయాడు సాధువు.

"ఎందుకిలా జరిగింది! సత్యనారాయణస్వామి తననింకా శోధిస్తున్నాడా? ఏం అపచారం జరిగింది ఇంతలో తనవల్ల!" అంటూ ఆలోచనలో పడిన సాధువు తనను సమీపించిన భార్యాకుమార్తెలవైపు ఆవేదనగా చూసాడు.

"ఇంతకాలానికి సత్యనారాయణస్వామి దయవల్ల మిమ్మల్ని చేరుకున్న ఆనందం ఆవిరైపోయింది. అకారణంగా మన ఓడ మునిగిపోయింది. కుమార భద్రుడు సముద్ర గర్భంలోకి వెళ్లిపోయాడు. అమ్మా! కళావతి! నీకెంతటి విచారకరమైన వార్తను తెచ్చాడో నీ తండ్రి చూసావా?" విషయం విని బావురుమంటున్న కుమార్తెను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు గద్గదస్వరంతో!

"నాథా! ఇలా జరుగుతుందని మేము వూహించను కూడా లేకుండ వున్నాము. మీరు క్షేమంగా తిరిగి రావాలని సత్యనారాయణవ్రతం చేస్తూ వున్నాము నేనూ, కళావతి! పూజ పూర్తవుతుండగా దూతవచ్చి మీరు వస్తున్న సందేశం తెలిపాడు! పట్టరాని సంతోషంతో తీర్థప్రసాదాలు తీసుకుని హడావుడీగా బయలుదేరాను. నావెనకే వచ్చింది అమ్మాయి కూడా! కానీ ఏం లాభం! ఇటువంటి ఘోరవార్త వినవలసి వచ్చింది." కన్నీళ్లతో చెప్పింది లీలావతి.

వాళ్ల మాటలు వింటున్న కళావతి ఆవేశంగా లేచింది.

"నా భర్త మరణించాక నేను బ్రతికి లాభమేమిటి? వంటరిగా జీవించాలన్న కోరిక లేదునాకు. నేనూ సహగమనం చేసి నా భర్తను చేరుకుంటాను! నన్ను ఆపకండి!"

"అయ్యో! దుఃఖావేశంతో ఎటువంటి నిర్ణయం తీసుకుందో చూసారా! ఆ సత్యనారాయణస్వామి అనుగ్రహంతో కలిగిన బిడ్డ! ఎంత అపురూపంగా పెంచుకున్నాము! చివరకు మనల్ని విచారసాగరంలో ముంచి వెళ్లిపోతుందిట! వింటున్నారా నాథా!"

ఆవేదనగా భార్య భుజం పట్టి కుదపడంతో మనస్సులో సాగుతున్న మధనం పూర్తయి ఏదో స్ఫురించింది సాధువుకు. అందుకే దిగ్గున లేచి కుమార్తెను ఆపుచేస్తూ–

"కళావతి! ఆవేశపడకమ్మా! ఇదంతా సత్యనారాయణస్వామి లీలా నాటకం. మనవల్ల తెలిసో, తెలియకో ఏదో అపరాధం జరిగింది! దాని ఫలితమే ఈ అనర్థం! అందుకే మనల్ని క్షమించమని నిర్మల హృదయంతో ప్రార్థిద్దాం! కరుణాంతరంగుడైన ఆస్వామి తప్పక మనలను కరుణిస్తాడు!" అంటూ చేతులు జోడించి ప్రార్థించాడు సాధువు.


"ఓసాధు! తప్పు చేసింది నీకుమార్తె! భర్త వస్తున్నాడన్న వార్త వినడంతో తీర్థప్రసాదాలు తీసుకోకుండ వున్నపళంగా పరుగెత్తుకు రావడంతో ఈ అనర్థం జరిగింది. ఇప్పటికైనా చేసిన తప్పుకు పశ్చాత్తాపంతో తిరిగి వెళ్లి తీర్థప్రసాదాలు స్వీకరిస్తే తప్పక ఆమె భర్త తిరిగి రాగలడు!" అశరీరవాణి వాక్కులు వినిపించాయి స్ఫుటంగా గగనంలోనుండి.


చప్పున లేచి కళ్లు తుడుచుకుంటూ "అశరీరవాణి పలుకులు నిజమే నాన్నా! తొందరపాటుతో అవివేకంగా ప్రవర్తించాను. ఇప్పుడే వెళ్లి తీర్థప్రసాదాలు తీసుకుని వస్తాను!" అంటూ రివ్వున వెనుదిరిగి వెళ్లింది కళావతి!

• • •

"ఆహా! ప్రభూ! మీ లీలలు అత్యద్భుతం! వాళ్ల తప్పులు వాళ్లకు తెలిసేలా చేసి వాళ్ల జీవితాలను శుభప్రదంగా తీర్చిదిద్దారు! అల్లుడు తిరిగి జీవించడంతో సంతోష సంభ్రమాలతో ఆ వైశ్యుడు మీపై మరింత భక్తి భావంతో ప్రతినెలా వ్రతం ఆచరిస్తూ సుఖంగా జీవిస్తున్నాడు! అతని అనుభవాలు విన్న వాళ్లంతా తాము అటువంటి పొరపాట్లు చేయకుండ జాగ్రత్త పడుతున్నారు. మొత్తానికి ప్రజలలో మీపై భక్తి విశ్వాసాలు ధృడమయ్యాయి! వాళ్లలో పాపభీతి, పుణ్యచింతన చోటు చేసుకున్నాయి! ఇంతకంటే కావలసిందేముంది?" నారదుని పలుకులకు చిరునవ్వు నవ్వుతూ "నీ మాటలు నిజమే నారదా! వర్ణాశ్రమ

## యాక్టింగ్ రాదా?






'పెళ్లి సంబంధం' చిత్రంలో సుమంత్‌తో దర్శకుడు రాఘవేంద్రరావు తాను ఆశించిన నటనను రాబట్టుకోవడానికి తలప్రాణం తోకకొచ్చిందట. ఫిల్మ్‌సిటీలో తీసిన కొన్ని సీన్‌లలో సుమంత్‌కి క్లోజప్ షాట్స్ తియ్యకుండా మేనేజ్ చేసుకున్నాడట. యాక్టింగ్ రాని సుమంత్‌తో ఫిల్మ్‌సిటీలో షూటింగ్ చేస్తే స్టూడియో రెంట్ పెరిగిపోతుందని భావించిన రాఘవేంద్రుడు రెంటు తక్కువగా వున్న పద్మాలయా స్టూడియోలోకి షూటింగ్ షిఫ్టు చేయించాడట.

## లారా దారే వేరు

ప్రపంచ సుందరీమణులుగా ఎంపికయిన వారంతా తమ అందాల్ని ప్రదర్శించి, తెరమీద వెలిగిపోయి కాసులు సంపాదించాలనుకుంటే, లారాదత్తా మాత్రం నటించడానికి ఇష్టపడకుండా దర్శకత్వం చేస్తానని తిరుగుతోందట. ఆమె అందాల్ని చూపించి బిజినెస్ చేసుకోవాలనుకునే నిర్మాతలు తెరవెనక వుండిపోయేలా దర్శకత్వం ఛాన్స్ ఎందుకిస్తారని సినీ జనాలు వ్యాఖ్యానిస్తున్నారు.

- శివానంద్. యన్





## నడక

''నువ్వు కనీసం రోజుకు నాలుగు కిలోమీటర్లు నడవాలి'' చెప్పాడు డాక్టర్.

''నేను పోస్ట్‌మేన్‌ని సార్'' నీరసంగా చెప్పాడు పోలయ్య.

## గాడిద

''నేనూ మా ఆవిడ పోట్లాడుకున్నామని చెప్పిన గాడిదకొడుకెవరు?''

''మీ అబ్బాయే'' చెప్పాడు చిన్నారావు.

## స్పెషల్

''ఇదేమిటోయ్... షేవింగ్‌లో స్పెషలు, ఆర్డినరీ అంటున్నావ్?''

''ఆర్డినరీ అంటే మీ గాయాలకు మీరే బాధ్యులు. స్పెషలంటే షేవింగ్ తర్వాత మేమే గాయాలకు మందు రాస్తాం'' చెప్పాడు సెలూన్ షాపతను.

**-పి.వి.రమణకుమార్** (చిలకలూరిపేట)

## జన్మలో తీర్చుకోలేను

'ఏమయ్యా! నా దగ్గర అప్పు తీసుకుని ఆరేళ్ళయింది. నా బాకీ ఒక్క పైసా కూడా చెల్లించలేదేమిటి?'' గట్టిగా అడిగాడు సుబ్బారావు.

''నేనారోజే చెప్పానుకదా. నీ రుణం నేనీ జన్మలో తీర్చుకోలేనని'' అన్నాడు అప్పారావు.

**- పి.వి.సుజాతరాయుడు** (జె.జె.నగర్)

## మిగలకపోతే...

''అమ్మగారు ఖరీదైన చీర సెలెక్ట్ చేసుకుంటే కొనుక్కోవద్దంటారేం సార్'' సేల్స్‌బోయ్ అన్నాడు.

''చీర కొనుక్కున్నాక డబ్బులు మిగలకపోతే...నేను లుంగీ కొనుక్కోలేను'' ఉక్రోషంగా అన్నాడు అచ్యుతానందం.

**-ప్రతాప వెంకట సుబ్బారాయుడు** (జె.జె.నగర్)

భేదం లేకుండ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులందరూ నేనేర్పరచిన ఈ వ్రతం చేసి సుఖశాంతులతో జీవించవచ్చు! కానీ ఉచ్చ, నీచ అంతరం చూపి నిర్లక్ష్యం చేస్తే మాత్రం కష్టాలు తప్పవు! అందుకు నిదర్శనం ఆ తుంగధ్వజ మహారాజే! చూడటువైపు!'' అన్న స్వామి గంభీరమైన పలుకులకు అబ్బురపడుతూ తిరిగి భూలోకంవైపు దృష్టి సారించాడు నారదుడు!

• • •

''ఆహా! ఈ పల్లెపట్టులలో ప్రకృతి సౌందర్యం ఎంతగా కనులకు విందు చేస్తున్నది! వేటలో అలసిన శరీరానికి ఈ వృక్ష చ్ఛాయలో కాసేపు విశ్రాంతి అవసరం!'' అనుకుంటూ గుఱ్ఱంపై నుండి దిగి సేద దీర్చుకోవటానికి వటవృక్షం క్రింద నీడలో కూర్చునున్నాడు తుంగధ్వజ మహారాజు.

విశాల విజయనగర సామ్రాజ్యాధీశుడైన ఆ మహారాజు వేటాడుతూ సైన్యం నుండి విడివడి పల్లెసీమలలోకి వచ్చాడు. చెట్టుక్రింద కూర్చుని దూరంగా ఆడుతూ, పాడుతున్న గుంపువైపు ఆసక్తిగా చూడసాగాడు. ఆ గుంపు కూడిన వారి దృష్టిగూడ మహారాజు మీద పడింది.

''మహారాజుగారు ఆ చెట్టుక్రింద కూర్చునున్నారురా! మన అదృష్టం బాగుంది. పదండి వారికి ప్రసాదం ఇచ్చి వద్దాం!'' గుంపు పెద్ద అనడంతో అందరూ వుత్సాహంగా లేచి పళ్లెరంలో ప్రసాదం పెట్టుకుని ఆయనను సమీపించారు. ''దండాలు మహారాజా! మేమీ పల్లెలో వుండే యాదవులం, పశువులను కాచుకుంటూ, పాడి పంటలతో మీ చల్లని పాలనలో నివసిస్తున్నాం. అయితే మనందరిని కాచే దొర ఆ సత్యనారాయణ స్వామేనని మొన్నగుడిలో అయ్యావారు చెప్పి, అందరికి మంచి జరుగుతుందని మాచేత ఆ స్వామి పూజ చేయించారు. ఆ పూజా ప్రసాదమే ఇది! తీసుకోండి మహారాజా! ఆ స్వామి మిమ్మల్ని చల్లగా చూస్తాడు!''

వినయంగా వాళ్లన్న పలుకులు ఎంతో మూర్ఖంగా అనిపించాయి తుంగధ్వజ మహారాజుకు. ఆ పళ్లెరంలోవున్న చక్కెర కలిపిన బియ్యపు నూకవైపు ఏహ్యంగా చూస్తూ ''మూర్ఖులారా! మీ మాటలను, చేతలను అమాయకత్వంగా భావించి వదిలివేస్తున్నాను. నావంటి మహారాజుకు మీరు సమర్పించే కానుక ఇదా? ఇటువంటి పదార్థం, మీవంటి వాళ్లిస్తే తినడం ఎంతటి న్యూనత కలిగిస్తుందో మీకు తెలి... వచ్చు! వెళ్లండి! నా ఏకాంతానికి భంగం ... కండి!'' అన్నాడు కఠినంగా.

ఆ మాటలకు భయపడుతూ ''క్షమించండి మహారాజా! మా తప్పు కాయండి!'' అంటూ ... రంతో తిరిగిపోతున్న వాళ్లవైపు చూస్తూ 'పల్లె ప్రజల అమాయకత్వానికి నవ్వుకూడ వస్తున్నది!' అను... కుంటూ లేచి గుఱ్ఱంపైకెక్కి రాజధానివైపు ... గంగా సాగిపోయాడు తుంగధ్వజుడు!

• • •

''మహారాజా! అనర్థం జరిగిపోయింది, హఠాత్తుగా మ్లేచ్ఛులు మన నగరంపై బడి ఆక్రమించుకు... న్నారు. తమ నూర్గురు పుత్రులు వారి నెదురించి వీర మరణం పొందారు. ఘోర విపత్తు సంభవించింది. ఇప్పుడు మీరు ఒంటరిగా వాళ్లనెదురించి జయించలేరు. మన సైన్యం వారికి లొంగిపోయింది. ఇప్పుడు తిరిగి వెనక్కు వెళ్లిపోవడమే మీకు శ్రేయస్కరం మహారాజా!''

వగరుస్తూ వేగులు వచ్చి చెప్పిన వార్త తుంగధ్వజుని దిగ్భ్రాంతుడిని చేసింది.

''ఏమిటీ వూహించని పరిణామం! ఎంతలో ఎంత అనర్థం జరిగిపోయింది! తనిలా హఠాత్తుగా రాజ్యహీనుడు, పుత్రహీనుడు కావడానికి ఏదో బలవత్తర కారణం వుండివుండాలి! తనవల్ల ఏదైనా పొరబాటు జరిగిందా?''

ఆత్మ విమర్శ చేసుకున్న తుంగధ్వజునికి తన తప్పిదం తెలిసివచ్చింది వెంటనే!


''అవును! సందేహంలేదు! ఆ గొల్లలు చెప్పినట్లు సత్యనారాయణస్వామి కరుణతో చల్లగా సాగుతున్న తన పాలన తను వారిచ్చిన ప్రసాదం రాజుననే అహంతో తీసుకోకుండ తిరస్కరించడంచేత ఈవిధంగా శత్రువుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇప్పుడిక విచారించి లాభంలేదు. ఆ స్వామి కరుణామయుడు! పశ్చాత్తాపంతో ప్రార్థిస్తే తన మొర తప్పక వింటాడు!'' అనుకుంటూ గిరుక్కున వెనుదిరిగి పల్లెసీమను చేరుకున్నాడు తుంగధ్వజుడు.

''పల్లెవాసులారా! మీరు నిర్మల హృదయంతో ఇచ్చిన స్వామి ప్రసాదం అహంభావంతో స్వీకరించని నాకు తగిన శిక్షే విధించబడింది! నా తప్పుకు విచారిస్తున్నాను. నన్ను మన్నించండి! నేను ఇప్పుడే ఆ స్వామిని పూజించి ప్రసాదం స్వీకరిస్తాను!''

రాజుననే అహంకారం విడిచి సామాన్య ప్రజల మధ్య కూర్చుని భక్తిగా సత్యనారాయణస్వామిని పూజించి, ప్రసాదం కళ్లకద్దుకుని ఆరగించాడు తుంగధ్వజుడు!

• • •

''ఆహా! సత్యనారాయణ ప్రభూ! సత్యదేవా! మీ లీలలు తెలుసుకోవడం ఎవరితరం? అహంకారంతో



కన్ను మిన్నుగానక మీ ప్రసాదాన్ని త్రోసిపుచ్చినందుకు తగిన ఫలం అనుభవించి తన తప్పు తనే తెలుసుకొనేలా చేసారు! స్వామీ లోక కళ్యాణార్థం మీరు ప్రసాదించిన వ్రత ప్రభావం అందరికీ అవగతమయ్యేలా చేస్తాయి వైశ్యుని, తుంగధ్వజుని వృత్తాంతాలు!'' అన్న నారదునివైపు ప్రసన్నంగా చూస్తూ ''అవును నారదా! కలియుగంలోని ప్రజలు ఈతి బాధలు చెందకుండ, ఐహిక వాంఛా పూర్తికి, సన్మార్గంలో ప్రవర్తించడానికీ నాచే నిర్దేశించబడిన ఈ వ్రతం కల్పతరువులా కోరిన కోర్కెలను ఈడేరుస్తుంది. నిర్మల హృదయంతో, అన్నమాట తప్పకుండ ఆచరిస్తే బీద బ్రాహ్మణుడు, కట్టెలమ్మేవానిలాగే సమస్త సుఖాలు, స్వర్గసాయుజ్యం లభిస్తాయి. అలాకాక మాట తప్పి మరిచేవారికి, అహంభావంతో తృణీకరించేవారికి కష్టాలు తప్పవుమరి! అందుకే నా పూజ నిర్వహించి, విధిగా వారి కథలను గూడ తెలుసుకుని, అక్షతలు తలపై జల్లుకొనేవారికి సర్వసౌభాగ్యాలు సమకూరేలా చూసే బాధ్యత స్వీకరిస్తున్నాను. కార్తీక మాసంలో ఈ వ్రతం చేసేవారికి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. ఇహపరసౌఖ్యాలు ఒనగూడుతాయి!'' అని తెలియజేసారు శ్రీ మహావిష్ణువు.

''అమృతోపమానమైన మీ పలుకులు విని ధన్యుడినైనాను! పరంధామా! తుంగధ్వజ మహారాజు మీ కృపతో పోయిన రాజ్యాన్ని, పుత్రులను పొంది, సుఖశాంతులతో జీవిస్తున్నాడుగదా! ఆయన ప్రోత్సాహంతో అన్ని వర్గాల ప్రజలు ధనికులు, పేదలు అన్న తారతమ్యం లేకుండ తమ శక్త్యనుసారం మిమ్మల్ని పూజిస్తూ సంతృప్తితో జీవనం సాగిస్తున్నారు. ఆహా! ఆ నగరంవైపు దృష్టి సారిస్తే హృదయం సంతోషంతో నిండిపోతున్నది ప్రభూ!'' అన్నాడు నారదుడు.

''నీ మాట యదార్థం నారదా! తుంగధ్వజుడు పాలించే ఆ ప్రాంతం మాకెంతో ప్రీతిపాత్రమైంది. అందుకే కాలక్రమేణా ఆ ప్రాంతం పవిత్ర క్షేత్రంగా మారేలా అనుగ్రహిస్తున్నాను. భావిలోకి తొంగి చూడు నారదా!'' అన్నారు శ్రీమహావిష్ణువు.

• • •

రత్నగిరి ప్రభువు అన్నమరాయుడు చింతాక్రాంతుడై ఆందోళనగా పచార్లు చేస్తున్నాడు. హఠాత్తుగా పొరుగురాజు తన రాజ్యంపై దండెత్తి తనను పరాజితుడిని చేయడంతో ఇలా కొండ గుహలలో తలదాల్చుకోవలసిన పరిస్థితి యేర్పడింది. తన రాజ్యం తిరిగి చేజిక్కించుకోవాలన్న ఆరాటం వున్నా బలవంతుడైన శత్రువును ఎదుర్కొనే అంగబలం, అర్థబలం రెండూ లేవిప్పుడు తనకు. 'ఈ విషమ పరిస్థితిలో తననాదుకోగల నాథుడు ఆ భగవంతుడొక్కడే! కానీ ఆ స్వామికి తనపై కరుణ కలిగేదెప్పుడు?'

ఎడతెరిపి లేని ఆలోచనలతో సొమ్మగిల్లిన అన్నమరాయుడు మగత నిద్రలోకి జారిపోయాడు.


''అన్నమరాయా! చింతించకు! నీవిప్పుడున్న కొండగుహకు దాపులోనే పొదలమధ్య మా ప్రతిరూపం నిక్షిప్తమైవున్నది. హరిహర హిరణ్యగర్భాత్మకమై త్రిమూర్తుల రూపాంతరంగా వెలసిన ఆ సత్యనారాయణుని నా అంశగా గ్రహించు. నీవా ప్రతిమను వెలికితీసి ఈ రత్నగిరిపై వేదోక్తంగా ప్రతిష్టించి పూజించు. నీ కష్టాలన్నీ కడతేరుతాయి!'' అన్న పలుకులు కర్ణపుటాలలో ప్రస్ఫుటంగా వినవస్తుంటే చటుక్కున లేచి ఆత్రంగా చుట్టూ చూసిన అన్నమరాయుడు స్వామి కరుణాదృష్టి తనపై పడిందని గ్రహించి ఆనందంతో పొంగిపోయాడు. తనకు వినిపించిన పలుకులననుసరించి పొదల మధ్య వెదికి దేదీప్యమానంగా వెలుగొందుతున్న స్వామి విగ్రహాన్ని కనుగొన్నాడు. స్వామి మూర్తికిరువైపులా మహాలక్ష్మి, పరమశివుని లింగరూపం గూడ వున్నాయి. ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని కళ్లకద్దుకుని స్వామి ఆదేశానుసారం రత్నగిరిపై ప్రతిష్టించాడు. అచిరకాలంలోనే సత్యనారాయణస్వామి అనుగ్రహంతో పోయిన రాజ్యాన్ని తిరిగి పొంది తన పాలనలో ఆ ప్రాంతాన్ని పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాడు.

• • •

ఆహా! భూలోక వైకుంఠంలా వెలిగిపోతున్నది ఈ అన్నవర క్షేత్రం! అన్నమరాయునికి వరాలు ప్రసాదించిన కారణంగా ఈ క్షేత్రానికి ఆ పేరే సముచితంగా వున్నది స్వామి! శ్రీమహాలక్ష్మి అనంతలక్ష్మిగా మీ ప్రక్కన కొలువైవుండగా మీరానతిచ్చినట్లు హరిహర హిరణ్యగర్భాత్మక రూపమైన మీ దివ్య రూపాన్ని వర్ణించడం వేయి నాలుకలున్న ఆ ఆదిశేషునికి, వాక్కుల కధిదేవతయైన వాగ్దేవికే మాటలు చాలనప్పుడు ఇక నావలన ఏమౌతుంది! అందుకే భక్తిభరిత హృదయంతో వినమ్రంగా పలుకుతున్నది నా మహతి 'సత్యనారాయణప్రభూ! నీకివే నా శతకోటి ప్రణామాలు!' అంటూ! స్వీకరించండి స్వామీ! పవిత్ర కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో మిమ్మల్ని పూజించే వారికి సర్వశుభాలను ప్రసాదించండి!'' తనువెల్లా భక్తి పారవశ్యంతో పులకిస్తుంటే చేతులు మోడ్చి ప్రార్థించాడు నారదుడు.

''త థాస్తు!'' అంటూ ప్రసన్నవదనంతో ఆశీర్వదించాడు సత్యనారాయణుడైన ఆ శ్రీమహావిష్ణువు! ★

## స్త్రీలకంటే పురుషులే ముందు



ఏడవడంవల్ల గుండె భారం తీరి వత్తిడి తగ్గుతుంది. ఆయువు పెరుగుతుంది. స్త్రీలకంటే పురుషులే ముందు మరణిస్తున్నారంటే కారణం వారు ఏడవడం చాలా తక్కువ. అవసరమైనప్పుడు ఏడవగలవారిలో మానసిక, శారీరక వ్యవస్థలు చాలా దృఢంగా ఉంటాయి అని మనస్తత్వ శాస్త్రజ్ఞులు తమ పరిశోధనా ఫలితాన్ని ప్రకటించారు.

## హేలీ కామెట్

బ్రిటన్, ఆస్ట్రియా శాస్త్రజ్ఞులు బాబిలోనియాలోని బంకమట్టి పలకల మీది శాసనాలను పరిశీలించి హేలీ తోకచుక్క 87 బి.సి.లోనూ, 164 బిసిలోనూ కనిపించిందని నిర్ధారణ చేసారు. ఒంకమట్టి మీది శాసనాలు ఈ తోకచుక్క చరిత్రను చైనా రికార్డులు కంటే ముందుకు తీసుకుపోతూంది. ప్రతి 75 మొదలు 80 సంవత్సరాలకు ఒకసారి సౌర కుటుంబంలోకి పోయే ఈ తోకచుక్క 1986వ సంవత్సరంలో భూమికి దగ్గరగా వచ్చింది.

## 145 సంవత్సరాల తరువాత...

అమెరికా సిన్సిన్నాటీ యూనివర్శిటీ లైబ్రరీ నుంచి 1823వ సంవత్సరంలో డా. జె. క్యూరీ ఒక పుస్తకాన్ని తీసుకువెళ్లాడు. ఇతడి ముని మనుమడు ఆ పుస్తకాన్ని డిసెంబర్ ఏడు, 1968న తిరిగి ఇచ్చాడు.

## ఒలింపిక్ జ్యోతి

1928వ సంవత్సరం ఆమ్స్టర్డామ్ ఒలింపిక్ క్రీడల్లో మొదటిసారిగా క్రీడలు పూర్తి అయ్యేదాకా ఒలింపిక్ జ్యోతిని వెలిగించారు.

- స్వాతి

